ఈనాడు

DATE -27-DECEMBER-2014

PAGE NO-06

# సునామీపై అవగాహన పెంచాలి

## • కేంద్ర మంత్రి హర్షవర్ధన్

ఈనాడు, హైదరాబాద్: కచ్చితమైన సునామీ హెచ్చరికల్లో భారత జాతీయ సముద్ర జలాల సమాచార వ్యవస్థ (ఇన్‌కాయిస్) ప్రపంచంలోనే ఉత్తమంగా నిలిచిందని, ఇది కేవలం భారత్‌కే కాకుండా అన్ని దేశాలకు సేవలందిస్తోందని కేంద్ర శాస్త్ర, సాంకేతిక, భూ విజ్ఞాన శాస్త్ర శాఖ మంత్రి డాక్టర్ హర్షవర్ధన్ పేర్కొన్నారు. సునామీ సంభవించి పది ఏళ్లు పూర్తయిన సందర్భంగా నగరంలోని ఇన్‌కాయిస్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యశాల ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడారు. వచ్చే రెండేళ్లలో సునామీపై ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. కేంద్ర శాస్త్ర, సాంకేతిక, భూ విజ్ఞాన శాస్త్ర శాఖ సహాయ మంత్రి సుజనా చౌదరి మాట్లాడుతూ సునామీలు, తుపాన్లను ఎలా ఎదుర్కొంటున్నామో భవిష్యత్తు తరాలకు తెలిసేలా పక్కా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ముందస్తు సమాచారాన్ని అందుకునే ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు హుద్‌హుద్ తుపాన్ను సమర్థంగా ఎదుర్కొన్నారని తెలిపారు.

భాజపా సభ్యత్వం పట్ల ప్రజల ఆసక్తి: భాజపా సభ్యత్వం పట్ల ప్రజలు ఆసక్తితో ఉన్నారని హర్షవర్ధన్ అన్నారు. భాజపా, ప్రధాని నరేంద్ర మోదీతోనే అభివృద్ధి జరుగుతుందని ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు. పార్టీ రాష్ట్ర కార్యాలయాన్ని సందర్శించిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. . వివిధ రాష్ట్రాల ఎన్నికల్లో గెలిచినట్లే దిల్లీ ఎన్నికల్లో కూడా పార్టీ గెలుస్తుందన్నారు. దక్షిణాదిలోని భాజపా సానుకూల పవనాలను బలంగా మార్చుకునేందుకు పార్టీ నేతలు ప్రయత్నించాలన్నారు. ఈ సందర్భంగా తెలంగాణలో పార్టీ శాసనసభా పక్షనేత కె.లక్ష్మణ్ తదితరులు ఆయన్ను కలిశారు.



ఇన్‌కాయిస్‌లో నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న కేంద్రమంత్రులు హర్షవర్ధన్, సుజనా చౌదరి